మీ నాన్నకు ఇతరులు సాధించిన స్పోర్ట్స్ రికార్డులు మాత్రమే తెలిసేవి.
మీరు పేజీ తిప్పితే చాలు, లోతైన విశ్లేషణలు.



Bharat Matrimony
Eg : 21, Reddy Girl
SEARCH

e-paper
click to download



# జలయజ్ఞం పట్ల కాటన్ వారసుల ఆసక్తి



లండన్: వందల సంవత్సరాల క్రితం గోదావరి, కృష్ణా నదులపై ఆనకట్టల నిర్మాణానికి శ్రీకారం చుట్టి అపర భగీరథుడిగా తెలుగు ప్రజల నీరాజనాలందుకున్న సర్ ఆర్థర్ కాటన్ వారసులు ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి డాక్టర్‌వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన జలయజ్ఞం ప్రాజెక్టుల పట్ల కుతూహలాన్ని, ఆసక్తిని ప్రదర్శించారు.

లండన్ సమీపంలోని హెన్లీ ఆన్ థేమ్స్‌లో నివసిస్తున్న కాటన్ ముని మనవడు రాబర్ట్ కాటన్‌ను తెలుగు ప్రముఖుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ బృందంలో ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమి అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, హైకోర్టు న్యాయమూర్తి తామాడ గోపాలకృష్ణ, ఆయన సతీమణి రాధ, లండన్ తెలుగు సంఘం(తాల్) అధ్యక్షులు దాసోజు రాములు, తాల్ మీడియా కార్యదర్శి కోట మల్లేష్ ఉన్నారు.

1987లో తాను ఆంధ్రప్రదేశ్‌ను, రాజమండ్రిలోని కాటన్ మ్యూజియంను సందర్శించానని రాబర్ట్ కాటన్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తనపట్ల తెలుగు ప్రజలు చూపిన ఆదరాభిమానాలను ఎన్నటికీ మరువలేనన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జలయజ్ఞం కార్యక్రమంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు, వాటి పురోగతికి సంబంధించిన అన్ని విషయాలు రాబర్ట్ కాటన్‌కు తెలుగు ప్రముఖుల బృందం వివరించింది. ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిని 'ఆధునిక కాటన్' అంటూ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రశంసించిన పత్రికల క్లిప్పింగ్‌లను ఆయనకు అందజేశారు. విషయాలన్నీ కుతూహలంగా విన్న ఆయన జలయజ్ఞం ప్రాజెక్టులు చూడటానికి, ముఖ్యమంత్రి వైఎస్‌ను కలిసేందుకు ఉత్సాహం చూపారు. ఆంధ్రప్రదేశ్ రావాలని వారు రాబర్ట్ కాటన్‌ను ఆహ్వానించారు.

Back to Listing Page

(0) Comments so far

కామెంట్స్

Post Your Comments:

Submit